క్లుప్తంగా

మొక్కలు జీవకోటికి ప్రాణాధారం



మొక్క నాటుతున్న ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, సిబ్బంది

రామగిరి(నల్లగొండ) : మొక్కలు సమస్త జీవ కోటికి ప్రాణాధారమని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్జీ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవికుమార్, కోటయ్య, డాక్టర్ వెల్దండి శ్రీధర్, బొజ్జ అనిల్‌కుమార్, మల్లేశం, కోటేష్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాసకల్యాణం

నకిరేకల్ : పట్టణంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రామలింగేశ్వరస్వామి 129వ మాస కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిషేకం, అలంకరణ గోపూజ, తీర్థప్రసాద వితరణ, రుద్రహోమం చేపట్టారు. అనంతరం ఆలయ పూజారి జిగురు లక్ష్మీనర్సింహ్మమూర్తి స్వామివారి మాస కల్యాణం కనుల పండువగా జరిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కొండ వెంకన్న, బొప్పని యాదగిరి, కందాల ప్రవీణరత్నారెడ్డి, చెన్న చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ

మర్రిగూడ : మండల తాజా మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణరెడ్డి, తమ్మడపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ, పీఏసీఎస్ డైరెక్టర్ మేకల గోవర్ధన్, యంజాల యాదగిరి, చెల్లం వెంకటేష్, జిల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు నిలిపివేయాలి

చిట్యాల : రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామ పరిధిలో ఏర్పాటు చేస్తున్న వెంచర్లకు, పరిశ్రమలకు వెళ్లేందుకుగాను మండలంలోని పెద్దకాపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీతిరుమలనాథ స్వామి ఆలయ భూముల మీదుగా నిర్మిస్తున్న రోడ్డు పనులను బుధవారం పలువురు గ్రామస్తులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి చిన్న లింగయ్య, వేణు, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, మాచర్ల యాదగిరి, పొట్లపల్లి స్వామి, నందిపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మహత్యలకు అడ్డాగా ఎస్సీ గురుకులాలు : స్వేరోస్

రామగిరి(నల్లగొండ): ఎస్సీ గురుకులాలు ఆత్మహత్యలకు అడ్డాగా మారాయని స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ అనుముల సురేష్ స్వేరో అన్నారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ గురుకుల పాఠశాలలు మారడానికి కారకులైన ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్వేరోస్ నాయకులు బొజ్జ పాండు, వెంకట్, వసంత్, రాఘవేంద్ర, కిరణ్, వినోద్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

చిట్యాల : మండలంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.శ్రావణ్‌కుమార్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వివిధ గ్రామాల అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీఓ ఎస్‌పీ.జయలక్ష్మి, ఏపీఓ శ్రీలత, ఏఓ గిరిబాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు

చండూరు : అర్హులందరికీ రేషన్‌కార్డులు అందుతాయని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వర్‌రావు, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నిర్మల, మున్సిపల్ కమిషనర్ మల్లేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

మర్రిగూడ : నూతన రేషన్‌కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 1492 మంది లబ్ధిదారులకు రేషన్‌కార్డుల పత్రాలను పంపిణీ మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, రాందాస్ శ్రీనివాస్, రవీందర్‌రావు, అనిల్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రంలోని పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన ప్రభుత్వం నూతనంగా మంజూరుచేసిన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఓ పక్కన అప్పులను తీర్చడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, చండూరు ఆర్డీఓ శ్రీదేవి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, తహసీల్దార్ ఎన్.నరేష్, ఎంపీడీఓ విజయభాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రభుత్వ గురుకుల, కేజీబీవీ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని గురుకుల, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య అందించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. వర్షాకాలంలో విద్యార్థులు ఎలాంటి సీజనల్ వ్యాధులకు గురికాకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గంలోని రెస్సిడెన్షియల్, కస్తూరిబా పాఠశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : రేషన్‌కార్డు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

గట్టుప్పల్ : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ సహకరించాలని, అవసరమైతే నియోజకవర్గాన్ని దత్తత తీసుకునేందుకు వెనుకాడకూడదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ త్రిపాఠితో కలిసి ఆయన నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నూతనంగా ఏర్పాటు జరిగిన గట్టుప్పల్ మండలంలో సంస్థాన్‌నారాయణపూర్ మండలం పరిధిలోని పుట్టపాక, చిల్లాపురం, వావిళ్లపల్లి, లచ్చమ్మగూడెం గ్రామాలు, చండూరు మండలం నుంచి కొండాపురం కలిపి పెద్ద మండలంగా చేసేందుకు సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. అదే విధంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. పార్టీలకతీతంగా పేదలకు రేషన్‌కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కిష్టాపురం, గట్టుప్పల్‌లో ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. రేషన్‌డీలర్ల కమీషన్ పెంపు, పాత స్టాకుల నిల్వల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆమె అన్నారు. 3కిలోమీటర్ల పరిధిలో ఓ రేషన్‌షాపు ఏర్పాటు, గిరిజన తండాలలో 1కిలోమీటర్‌లో ఓ రేషన్‌షాపు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీదేవి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ మాధవరెడ్డి, డీటీసీఎస్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.



గట్టుప్పల్‌లో రేషన్‌కార్డు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, కలెక్టర్ త్రిపాఠి

ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేత

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడెం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం నిర్వాసితులకు బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. శివన్నగూడెం ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 53మంది నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా ఆయన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి మాట్లాడారు. వారి వెంట మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, చిట్యాల రంగారెడ్డి, ఐతగోని వెంకటయ్య, నిర్వాసితులు పాల్గొన్నారు.

మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : మహిళా శిశు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన మెడికల్ కిట్లను బుధవారం స్థానిక సాయి కల్యాణ మండపంలో ఆయన అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేసి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సౌకర్యాలను, పౌష్టికాహారాన్ని సద్వినియోగం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి అస్రాఅంజుమ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్లు సునీత, భవానీ, సరితా, జ్యోతి, కళావతి, శారదా రాణి, అరుణశ్రీ, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోకు పూర్వవైభవం తీసుకువస్తా

నార్కట్‌పల్లి : ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం నార్కట్‌పల్లి డిపోకు పూర్వ వైభవం తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోకు అదనంగా మూడు నూతన బస్సులు రావడంతో వాటిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. త్వరలో 25బస్సులు రానున్నట్లు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో డిపోకు మంచి రోజులు వచ్చాయని, గతంలో కన్నా ఎక్కువ బస్సులను డిపోకు తీసుకరానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎం జానిరెడ్డి, డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ శ్రీనాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బండా సాగర్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఐతరాజు యాదయ్య, డిపో ఏడీసీ కర్నాటి శ్రీనివాస్, టీఐ 3 ఎల్లయ్య, బెల్లి సత్తయ్య, నాయకులు దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, పాశం శ్రీనివాస్‌రెడ్డి, స్రవంతి, భరత్, కృష్ణ ఉన్నారు.



నకిరేకల్ : అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నార్కట్‌పల్లి : నూతన బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం తదితరులు

రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులు

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ తక్షణమే చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు లక్షల రుణం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాట తప్పి కొందరికే రుణమాఫీ చేసిందని ఆరోపించారు. మిగిలిన వారందరికీ వెంటనే రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా కోశాధికారి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, పిల్లి రామరాజుయాదవ్, నూకల వెంకటనారాయణరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బండారు ప్రసాద్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి, గుండకండ్ల సాయన్న, మోహన్‌రెడ్డి, జగ్జీవన్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నకిరేకల్ : విద్యా, ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు యాటా మధుసూదన్‌రెడ్డి, జగతి మాట్లాడారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరారు. ఫైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలన్నారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పోతుల గోపాల్, చింతపల్లి రవీందర్, కొత్త సుధాకర్‌రెడ్డి, కుర్మీళ్ల శ్రీనివాస్, బొమ్మిడి శ్రీను, ఎర్ర సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) నాయకులు అన్నారు. బుధవారం సంఘం మండల ప్రధాన కార్యదర్శి పున్నా కృష్ణయ్య మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేసి ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ పోస్టులను పదోన్నతి ద్వారా భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో రజియొద్దిన్, వెంకటయ్య, శ్రీనివాస్, విజయలక్ష్మి, జ్యోతి, వసుమతి ఉన్నారు.

కట్టంగూర్ : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో డీటీ ఫ్రాంక్లిన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ జిల్లా నాయకుడు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకులు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.కృష్ణ, డీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వీరస్వామి, ఫిరోజ్, మాణిక్యం, నాగభూషణం ఉన్నారు.




నకిరేకల్ : తహసీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చండూరు : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకుడు చిక్కుళ్ల రామలింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రాలలో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు నాంపల్లి సైదులు, బొమ్మరబోయిన సైదులు, సతీష్, శ్రీనివాస్,నరసింహచారి, ఎర్రోళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నకిరేకల్ : పట్టణంలోని మెయిన్‌సెంటర్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, కొండ వెంకన్నగౌడ్, మంగినపల్లి రాజు, కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్, మట్టిపల్లి వీరు, వేమవరపు నర్సింహులు పాల్గొన్నారు.



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

శాలిగౌరారం : భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సుమారు 800 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌చైర్మన్లు నరిగె నర్సింహ, చామల మహేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

నల్లగొండ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.8,158కోట్లు వెంటనే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు ఇందూర్ సాగర్, ఖమ్మంపాటి శంకర్, ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. బుధవారం విద్యారంగలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్‌లో వారు పాల్గొని మాట్లాడారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల చదువులు ముందు వెళ్లేలా సీఎం ఆలోచించాలన్నారు. సంక్షేమ వసతిగృహాలకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బరిగెల వెంకటేష్, జిల్లా కార్యదర్శి పవన్, నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్

నకిరేకల్ : విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో విద్యాసంస్థల బంద్ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు పిట్టల అనిల్, రవీందర్, అంబటి అశ్వింత్, మహేష్, రాహుల్, కార్తీక్, రాకేష్, ధనుష్, భరత్, మణికంఠ, వంశీ, సాహితీ పాల్గొన్నారు.



నల్లగొండ : నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

తిప్పర్తి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకరావాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యశ్వంత్, మణికంఠ, మహేష్, తరుణ్, పరుశురాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

చండూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లె రాజు, కురుపాటి పరమేశ్, పలు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. బుధవారం విద్యార్థి సంఘాల పిలుపుమేరకు నిర్వహించిన బంధ్ మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, హరిక్రిష్ణ, రాజు, చరణ్, రమేష్, జోగేందర్, నవీన్ ఉన్నారు.

మునుగోడు : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గోపగోని ఉదయ్‌గౌడ్, బొడ్డుపల్లి నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఎరువులు విక్రయించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మునుగోడు : ఎరువుల దుకాణాల యజమానులు ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం రైతులకు ఎరువులు విక్రయించాలని, తమ ఇష్టానుసారంగా విక్రయిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం చండూరు ఆర్డీఓ శ్రీదేవి, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలల్లో తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కొందరు వ్యాపారులు యూరియా కావాలనే బ్లాక్‌చేసి అదనపు ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో 177 బస్తాల యూరియా రికార్డుల్లో తేడాలు రాగా ఆ దుకాణంపై 6ఏ కేసు నమోదు చేయాలని స్థానిక వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మునుగోడు ఏడీఏ బి.వేణుగోపాల్, తహసీల్దార్ నరేష్, ఏఓ పద్మజ తదితరులు ఉన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

నకిరేకల్ : పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, వ్యవసాయశాఖ ఇన్‌చార్జ్ ఏడీఏ మహమ్మద్ జానీమియా, తహసీల్దార్ యాదగిరి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలను, రిజిస్టర్లను, బిల్‌బుక్‌లను పరిశీలించారు. రైతులకు ఈపాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరపాలని ఆదేశించారు.



మునుగోడులోని ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

ఎమ్మార్పీ ధరకే ఎరువులు విక్రయించాలి

కేతేపల్లి : ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా సివిల్ సప్లై ఎండీ, కేతేపల్లి మండల ప్రత్యేక అధికారి జె.హరీష్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలో గల ఎరువుల దుకాణాలను స్థానిక అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. రైతులకు యూరియా, ఇతర ఎరువులను డీలర్లు తప్పనసరిగా ఈపీఓస్ మిషన్ ద్వారానే విక్రయించాలని ఆదేశించారు. తనిఖీల్లో కేతేపల్లి తహసీల్దారు రమాదేవి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఏఓ బి.పురుషోత్తం, ఆర్ఐ వెంకన్న పాల్గొన్నారు.

బీఈడీ కళాశాలలో నిబంధనలు పాటించాలి

రామగిరి(నల్లగొండ) : ఎంజీయూ పరిధిలోని బీఈడీ, ఎంఈడీ కళాశాలలు యూనివర్సిటీ నిబంధనలు పాటించాలని అకడమిక్ డైరెక్టర్ వై.ప్రశాంతి అన్నారు. ఎంజీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న బీఈడీ, ఎంఈడీ, డీపీఈడీ, ఎంపీఈడీ, బీపీఈడీ కళాశాలలకు యూనివర్సిటీ గుర్తింపుకై ఈ నెల 19నుంచి 23 వరకు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బోధన విధానంలో మార్పులతో ఛాత్రోపాధ్యాయులకు టీఎల్ఎం ఉపయోగించి బోధన సాగించాలన్నారు. కార్యక్రమంలో ఎంజీయూ విద్యావిభాగం డీన్ ప్రొఫెసర్ రామకృష్ణ, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ బి.సుజాత, ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.జయంతి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో భారీ వర్షం

శాలిగౌరారం : మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలో 46.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల ప్రణాళిక అధికారి, మండల సహాయ గణాంక అధికారి రామదాసు బుధవారం తెలిపారు. వర్షానికి గ్రామాల్లోని వీధులు, రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల మీదుగా వరదనీరు ప్రవహిస్తుండడంతో వరి, పత్తిపంటలు నీట మునగడంతో పాటు వరద ప్రభావంతో కోతకు గురై దెబ్బతిన్నాయి.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నకిరేకల్ : యువత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు, బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర బెల్లి యాదయ్య కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24నుంచి వచ్చే నెల 2వరకు నిర్వహించే సైకిల్ యాత్ర ప్రచార పోస్టర్‌ను బుధవారం స్థానిక కళాశాలలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పాల్గొని మాట్లాడుతూ.. గురువారం నుంచి ప్రారంభమయ్యే ఈ సైకిల్‌యాత్ర జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గ కేంద్రాలు, 25మండలాల్లో పర్యటిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదరి వడ్డగాని మహేష్, శంకర్, ప్రవీణ, రాము పాల్గొన్నారు.

మర్రిగూడ : యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 24నుంచి ఆగస్టు 2వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సైకిల్ యాత్ర పోస్టర్‌ను బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా లింగస్వామి, నాయకులు టేకుమట్ల కృష్ణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సల్వోజు రామలింగచారి ఉన్నారు.

కేతేపల్లి : విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని తహసీల్దార్ రమాదేవి కోరారు. డ్రగ్స్, గంజాయి అరికట్టాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న సైకిల్‌యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్, నాయకులు శంకర్, రమేష్, రాము, వెంకటేష్ పాల్గొన్నారు.

గట్టుప్పల్ : గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలకు ఆన్‌లైన్ బెట్టింగ్స్, లోన్‌యాప్‌లకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని గట్టుప్పల్ ఎస్ఐ సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనకై జిల్లా వ్యాప్తంగా డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24నుంచి ఆగస్టు 2వతేదీ వరకు నిర్వహించే సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్లను డీవైఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ, వ్యక్యాస మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, మండల కమిటీ సభ్యులు మలిగా శివ, శ్రీశైలం పాల్గొన్నారు.



గట్టుప్పల్ : పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్ఐ

కట్టంగూర్ : మత్తు పదార్థాల నిర్మూలన కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఈ నెల 24నుంచి ఆగస్టు 2వరకు చేపట్టే యువ చైతన్య సైకిల్‌యాత్రను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మునుగోటి రవీందర్ చేతుల మీదుగా సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు గంట మల్లేష్, కక్కిరేణి స్వామి, సురారపు విఘ్నేష్ ఉన్నారు.